యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


ఇల్లెందు: కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న న్యాయమూర్తి కీర్తి చంద్రికారెడ్డి

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో సింగరేణి, కేటీపీఎస్ ఉపాధి పని ప్రాంతాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్థానికులు ఆసనాలు వేసి ధ్యానం చేశారు. పలువురు మాట్లాడుతూ.. మానసిక, శారీరక ఆరోగ్యం కావాలంటే శ్వాస మీద ధ్యాస పెట్టాలని దీనికోసం ప్రతిరోజూ యోగా చేయాలని, దీంతో ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.
– సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెంరూరల్: చాతకొండలోని 6వ బెటాలియన్‌లో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, ఉద్యోగులు


చుంచుపల్లి: పని ప్రదేశంలో యోగాసనాలు వేస్తున్న ఉపాధి కూలీలు



పాల్వంచరూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో.. అధికారులు, బిక్కుతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో..


ఇల్లెందు: యోగా చేస్తున్న సింగరేణి జీఎం జాన్ ఆనంద్, ఉద్యోగులు




టేకులపల్లి: గోలియా తండా ప్రాథమిక పాఠశాలలో...., సాయమ్మ చెరువు వద్ద యోగా చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ, కేజీబీవీలో.. బాలికలు


సింగరేణి(కొత్తగూడెం): ఏరియాలో యోగా ప్రతిజ్ఞ చేస్తున్న జీఎంలు, ఉద్యోగులు


పాల్వంచ: ఆసనాలు వేస్తున్న కేటీపీఎస్ ఉద్యోగులు


కొత్తగూడెంరూరల్: త్రివేణి పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు


కొత్తగూడెంఅర్బన్: మాట్లాడుతున్న సింగరేణి జీఎం బసవయ్య

క్లుప్తంగా

గ్రీన్ వారియర్ చంద్రశేఖర్‌కు డీఎఫ్‌ఓ అభినందనలు


చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న లక్ష్మణ్ రంజిత్

చుంచుపల్లి: పర్యావరణంతో పాటు అడవుల సంరక్షణ విషయంలో అవగాహన కల్పిస్తూ ఉత్తమ సేవలు అందించి ఇటీవల అటవీశాఖ మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి చేత ప్రశంసలు పొందిన గ్రీన్‌వారియర్ చంద్రశేఖర్ బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి లక్ష్మణ్ రంజిత్‌ను తన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌ఓ చంద్రశేఖర్‌ను అభినందించారు. జిల్లాలో పర్యావరణ పరిరక్షణపై చంద్రశేఖర్ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.

ఓబీ కార్మికులకు 'ఉపాధి' కల్పించాలి

టేకులపల్లి: కోయగూడెం ఓబీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఇఫ్టూ నాయకుల బృందం బుధవారం ఎల్‌ఎస్‌ఎన్ యాజమాన్యానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరినీ కొనసాగించాలని కోరారు. రాజకీయాలకతీతంగా వ్యవహరించాలని, కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కల్తి శంకర్, పాదెం హరీష్, కోటిలింగం, కల్తి వెంకటేశ్వర్లు, గుగులోత్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

'దశాబ్ది దగా'ను విజయవంతం చేయాలి

ఇల్లెందు: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ దశాబ్ది ఉత్సవాల పేరుతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతుందని దీనికి వ్యతిరేకంగా పట్టణంలోని జగదాంబా సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం దీక్ష చేపడుతున్నామని కాంగ్రెస్ జిల్లా నాయకులు చీమల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు డానియేల్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అవినీతి పాలన, దుర్వినియోగంను ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్ తీరును ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు ఈ దీక్ష చేపట్టినట్లు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు సన్మానం

ఇల్లెందు: మున్సిపల్ కార్మికుల శ్రమ ఫలితంగా రాష్ట్ర దేశస్థాయిలో ఇల్లెందు మున్సిపాల్టీ కీర్తి పతాకం ఎగిరిందని, అగ్రస్థానంలో ఇతర మున్సిపాల్టీల సరసన నిలిచిందని అలాంటి మున్సిపల్ కార్మికులు 'సఫాయి అన్న – సలాం అన్న' నినాదం సఫలీకృతం చేసినందున వారందరిని ఘనంగా సత్కరించారు. బుధవారం ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. కార్మికుల శ్రమ ఫలితంగానే మున్సిపాల్టీ అగ్రస్థానంలో నిలిచిందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో కార్మికుల కృషి ఎనలేనిదన్నారు. అలాంటి కార్మికులను గౌరవించటం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంకుషావలీ, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలోనే జిల్లాలోకి 'పీపుల్స్ మార్చ్'


మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటప్రవీణ్‌నాయక్

ఇల్లెందు: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 27 లేదా 28వ తేదీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించనున్నందున పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కామేపల్లి జెడ్పీటీసీ వెంకటప్రవీణ్‌నాయక్ కోరారు. ఇల్లెందులో బుధవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో భట్టి పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే, రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ పోటీలో యువత పెద్దసంఖ్యలో పాల్గొనేలా నాయకులు అవగాహన కల్పించాలన్నారు. మాలోతు శంకర్‌నాయక్, మాలోతు మున్నానాయక్, సంత్యా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి


తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

టేకులపల్లి: రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మచారి అన్నారు. ఈ మేరకు బుధవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి తహసీల్దార్ వీరభద్రంకు వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రుణాలు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించకపోవడంతో దళారులు గ్రామాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధిక ధరలకు అంటగట్టడమే గాక వడ్డీలతో సహా పంటలు కూడా వారికే అప్పగించే ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జరుపుల సుందర్, నాగరాజు, లాలు, ఏనుటి నాగయ్య, పంతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో దోపిడీని అరికట్టాలి


మాట్లాడుతున్న అజీద్

పాల్వంచ: ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.అజిద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా విద్యాశాఖ అధికారులు నిద్రవీడటం లేదన్నారు. ఈ టెక్నో, ఒలంపియాడ్, ట్రిపుల్ ఐఐటీ పేర్లతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేసుకుని ఫీజులు వసూళ్లు చేస్తున్నట్లు చెప్పారు. విద్యాహక్కు చట్టం నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, స్టేషనరీ వంటివి కూడా సగానికి కంటే ఎక్కువ ధరలకు పాఠశాలల్లోనే అమ్ముతున్నారని ఆరోపించారు. దీనిపై ప్రత్యక్ష పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుజన్ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు రండి..


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఎస్పీ నాయకులు

కొత్తగూడెంఅర్బన్: నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బహిరంగ చర్చకు రావాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఆయన 'జెండా– అజెండా' కార్యక్రమంలో భాగంగా పలు వార్డుల్లో ప్రజలకు పార్టీ విధివిధానాలను వివరించే కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గంలో ఐదేళ్లుగా అభివృద్ధి జరగలేదని, ఈ విషయంలో చర్చకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జునరావు, మాలోత్ వీరునాయక్, రవికుమార్, పోలే కనకరాజు, దాసరి జైసింగ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం


పుస్తకాలను అందజేస్తున్న ఎంపీపీ శాంతి

చుంచుపల్లి: బాబూ క్యాంపులోని జీహెచ్‌ఎస్ పాఠశాలను మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి బుధవారం సందర్శించారు. పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న మినరల్ వాటర్ ఏర్పాటును ఆమె అభినందించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ ఆరిఫ్ ఖాన్, ఎంపీటీసీ భూక్యా రుక్మిణీ, హెచ్‌ఎం మధురవాణి, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, సుబ్బారావు, రమేశ్, శంకర్ పాల్గొన్నారు.

అర్బన్ పార్క్ పరిశీలన


ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఎఫ్‌డీఓ వెంకన్న

ఇల్లెందురూరల్: మండలంలోని అటవీశాఖ అర్బన్ పార్క్‌ను ఎఫ్‌డీఓ బర్మావత్ వెంకన్న బుధవారం సందర్శించారు. రెండు రోజుల క్రితం ఎఫ్‌డీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన పార్క్‌లో నిర్మాణ పనులను పరిశీలించారు. పార్క్ నమూనా మ్యాప్ ద్వారా నిర్మాణ పనులను పర్యవేక్షించారు. మాట్లాడుతూ.. పార్క్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పాల్వంచరూరల్: పాండురంగాపురం గ్రామంలో బుధవారం జీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు షాలీమ్, రాము, వాణి, జయరాజ్, ఫార్మాసిస్ట్ స్వామి 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొబైల్ హెల్త్ యూనిట్ ద్వారా ఇప్పటి వరకు రెండువేల మందికి వైద్యసేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. పిట్టల సంపత్‌కుమార్, హరిబాబు, జాఫర్, వజ్జ వాసు, నాగరాజు, నాగేంద్రబాబు, ప్రశాంత్, జానీ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: మిడ్ మీల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం జూలూరుపాడు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల ఊబిలో కూరకపోయారని, పిల్లల కడుపులు నింపిన మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించకపోవడం ఏమటని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన వర్కర్లకు రావల్సిన బిల్లులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ గుగులోత్ వెంకట్‌కు అందజేశారు. కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చింతా స్వరాజ్‌రావు, చాంద్‌పాషా, అఖిల్, గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, కార్మికులు ముదిగొండ లక్ష్మి, గడల మంగమ్మ, సరస్వతి, దేవి, నాగమణి, హైమావతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పగడాల అఖిల్, ప్రధాన కార్యదర్శి ఎస్కే చాంద్‌పాషా మాట్లాడుతూ.. విద్యారంగం, విద్యార్థులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మనోజ్, బడుగు మౌళి, రాము, మధు, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగమూర్తి ప్రొఫెసర్ జయశంకర్


కొత్తగూడెంఅర్బన్: పూలమాల వేస్తున్న గ్రంథాలయ పాలకురాలు వరలక్ష్మీదేవి

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ సాధన కోసం ఎన్నో కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ కోసం తన జీవితాన్ని ధారపోసి ఆజన్మ బ్రహ్మచారిగా ఉండి చివరికి తెలంగాణను చూడకుండానే ప్రాణాలు విడిచిన త్యాగమూర్తి అని గ్రంథాలయ పాలకులు వరలక్ష్మీదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీదేవి మాట్లాడారు. కార్యక్రమంలో జి.మణిమధు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం దీక్ష చేపట్టారు. జేఏసీ నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో ప్రభుత్వం అమరవీరులను, తెలంగాణ ఉద్యమకారులను మరిచిపోయిందని దీనికి నిరసనగా ఈరోజు దీక్ష చేపట్టామన్నారు. ఈ దీక్ష శిబిరాన్ని పలు ప్రజా, కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రుద్రంపూర్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 12వ వర్ధంతిని మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. 1956లో తొలి దశ ఉద్యమం నుంచే తెలంగాణ అస్థిత్వాన్ని నిలబెట్టే ప్రయత్నం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. విద్యార్థిగా ఉద్యమ అడుగులు వేసి.. ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా తన పోరాట చైతన్యాన్ని పాఠాల ద్వారా విద్యార్థులకు బోధిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని బతికించాడని కీర్తించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు పులిగళ్ల మాధవరావు, యలమద్ది రవి, ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఇల్లెందురూరల్: జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దిండిగల రాజేందర్


సింగరేణి(కొత్తగూడెం): రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టిన కార్మికులు

■ గూడెం వచ్చిన 'గాంధీ'


బిక్షాటన చేస్తున్న మధు

పొట్ట నింపుకోవడానికి పుట్టెడు ఉపాయాలు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన మధు ఆకలి తీర్చుకునేందుకు ఒళ్లంతా తెల్లని రంగు పులుముకొని మహాత్మా గాంధీ వేషధారణలో ఊరూరా తిరుగూ బిక్షాటన చేస్తుంటాడు. బుధవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహం వలె నిలబడి బిక్షాటన చేస్తుండగా పలువురు గాంధీతాత విగ్రహం భలే ఉందంటూ పరిశీలనగా చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్ మనిపించింది. – సుజాతనగర్

ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం


ఇల్లెందు: శ్రీ హరిహర క్షేత్రంలో హోమం పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ దంపతులు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మజీద్‌లు, చర్చిల్లో నమాజ్, ప్రార్థనలు.. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వక్తలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తోందని, తెలంగాణలో అన్ని మతాలు, కులాలకు ముఖ్యమంత్రి సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో పల్లకీ మోస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు


జూలూరుపాడు: చర్చిలో పాస్టర్ ఆశీస్సులు తీసుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాములు నాయక్


పాల్వంచరూరల్: లక్ష కుంకుమార్చనలో భక్తులు


కోలాటం వేస్తున్న మహిళలు